క్లుప్తంగా

స్వర్ణ కిరీటానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక డీసీసీబీ కాలనీలో భూ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కొలువైన స్వామివారికి బంగారు కిరీటం చేయించే నిమిత్తం బొంగు అప్పలనాయడు, రాములమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బొంగు గోవిందరావు రూ.1,00,116 విరాళంగా సమర్పించినట్లు అర్చకులు గోపాలాచార్యులు తెలిపారు. దాతల సహకారంతో కిరీటం చేయిస్తున్నట్లు చెప్పారు.

తెలుగు సాహితీ సంబరాలకు ఆహ్వానం



ముకుందరావు

ఎచ్చెర్ల క్యాంపస్: మే 10, 11వ తేదీల్లో ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు ఏలూరు పట్టణంలో ఐఎస్‌వో సంస్థ గుర్తింపు పొందిన శ్రీకళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ పోటీలకు శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ పెద్దంటి ముకుందరావుకి ఆహ్వానం అందింది. ప్రపంచవ్యాప్తంగా పలువురు రచయితలు, సాహితీవేత్తలు, వక్తలు హాజరవ్వనున్నారు. దీంతో ఆయనకు డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ, పరిపాలన అధికారి ముని రామకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు.

ఆహార సామగ్రి వితరణ



ఆటోడ్రైవర్ భూమయ్యకు సామగ్రి అందజేస్తున్న జేసీ ప్రతినిధులు

శ్రీకాకుళం: జేసీఐ జోన్ ఫోర్ అధ్యక్షుడు, జీఎఫ్ఎస్ పీడీఎం వినీత్‌కుమార్ సోమవారం నగరంలో పర్యటించారు.జనవరి నుంచి ఇప్పటి వరకు జేసీ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. అనంతరం పేదలకు సేవ చేస్తున్న ఆటోడ్రైవర్ భూమయ్యకు నగదు, బియ్యం, పప్పు దినుసులను అందజేశారు. కార్యక్రమంలో జేఎఫ్ఎస్ కె.వి.రావు, ఎన్వీసీ జయకుమార్, సెనేటర్ పాలిశెట్టి ఉమా, డాక్టర్ సుబ్రహ్మణ్యం, కుర్ర శివ, జోన్ అడ్వైజర్ శంకర్, ఐపీజెడ్‌పీ పాలిశెట్టి మధుబాబు, ట్రెజరర్ కామేశ్వరరావు, ప్రాజెక్ట్ చైర్మన్ ముఖేష్, సందీప్‌మోహన్, హరికుమార్, ప్రవీణ్‌కుమార్, విప్లవకుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత



ఎచ్చెర్ల: విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సిబ్బంది

ఎచ్చెర్ల: లావేరు మండలంలో మురపాక గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్లు అందజేశారు. 2023 నుంచి ఇక్కడ ఒకేషనల్ ట్రేడ్ కోర్సుల్లో భాగంగా విద్యార్థులకు బ్యూటీ, వెల్‌నెస్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని ప్రిన్సిపాల్ బి.సుధారాణి తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ కొన్ని అప్పలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: పోషకాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఎచ్చెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ కె.అరుణకుమారి అన్నారు. మండలంలోని బొంతలకోడూరు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారం, పిల్లల పోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దళితుల సాంఘిక బహిష్కరణ సరికాదు



పొన్నాడ రుషి

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో దళితులకు సాంఘిక బహిష్కరణ చేస్తే చూస్తూ ఊరుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం మాజీ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి అన్నారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబునాయుడికి దళితులంటే ఎప్పుడూ చిన్నచూపేనని, మనిషిగా పుట్టాలనుకునే వాడెవ్వడైనా ఎస్సీలో పుడతారా అని అనే మాటలు దళితులు ఇంకా మరిచిపోలేదన్నారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో జరిగిన సంఘటన అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడుస్తున్నా ఇంకా దళితులపై వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు.

అధరహో..!



జీడి పండ్లు



ఆరబెట్టిన జీడిపిక్కలు

- ఆశాజనకంగా జీడి పిక్కల ధర
- దిగుబడి తగ్గినా పెరిగిన రేటు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



జీడితోట

ఎచ్చెర్ల: ఈ ఏడాది జీడి పిక్కల రేటు ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది పంట దిగుబడి ఆశించినవిధంగా లేకపోయినప్పటికీ రేటు మాత్రం బాగుంది. ప్రస్తుతం మార్కెట్లో జీడి పిక్కల 100 కేజీల బస్తా నాణ్యత ఆధారంగా రూ.13 వేలు నుంచి రూ.15 వేలు వరకు పలుకుతోంది. ఎచ్చెర్ల నియోజకవర్గంలో వరిపంట తర్వాత రైతులు అధికంగా ఆధారపడేది జీడి మామిడి పైనే. ఎచ్చెర్ల మండలంలో 704 ఎకరాల మామిడి, 3,736 ఎకరాల జీడిని పండిస్తున్నారు. రణస్థలం మండలంలో 1,487 ఎకరాల మామిడి, 3,700 ఎకరాల జీడి, లావేరు మండలంలో 141 ఎకరాల మామిడి, 1,119 ఎకరాల జీడిపంటను సాగు చేస్తున్నారు. ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం మండలాల్లోని సముద్రతీర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో అధికంగా జీడి మామిడి పంట సాగులో ఉంది. మిగతా గ్రామాల్లో ఓ మోస్తారుగా ఈ పంట సాగు చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉండడంతో జీడిపూత నెల ఆలస్యమై పెట్టుబడులు తగ్గట్టు దిగుబడులు రాలేదని రైతులు చెబుతున్నారు.

మూడు నెలలు అనుకూలం

మార్చి నుంచి మే నెలాఖరు వరకు సుమారు మూడు నెలలు జీడిమామిడికి అనువైన కాలం. ఇతర పంటలతో పోల్చుకుంటే జీడి మామిడి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం అందజేస్తుంది. ఎకరా విస్తీర్ణంలో పెద్ద జీడి మామిడి చెట్ల వల్ల నాలుగు నుంచి ఐదు బస్తాలు దిగుబడి వస్తుంది. తోట సంరక్షణ, దుక్కి ఎరువులు, క్రిమి సంహారక మందులు, కూలీల ఖర్చు అన్నీ కలిపి ఎకరాకి రూ.8 వేలు నుంచి రూ.10 వేలు ఖర్చవుతుంది. ప్రభుత్వం కూడా ఉద్యానవనశాఖ ద్వారా జీడి రైతులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తోంది. సీజనల్‌గా జీడి తోటలకు వచ్చే తెగుళ్ల నివారించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు సూచనలు అందిస్తోంది. జాబ్ కార్డు ఉన్న రైతులు ఉపాధి హామీ పథకంలో భాగంగా జీడి తోటల్లోని గట్లు పటిష్టం చేయటం, తుప్పలు తొలగించడం వంటి పనులను ఉచితంగా చేసుకోవచ్చు.

రేటు బాగుంది



ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు ఆశించినవిధంగా లేకపోయినా జీడి పిక్కలు మాత్రం బాగానే కాశాయి. పెద్ద తోటల కంటే హైబ్రీడ్ దిగుబడులు బాగున్నాయి. కొన్ని ప్రాంతాల్లో జీడిపంట దిగుబడి తగ్గినా రేటు బాగుండటంతో ఆ లోటు భర్తీ అవుతోంది

– దాలినాయుడు, గొల్లపేట, ఎచ్చెర్ల మండలం

గ్రామంలోనే కొనుగోలు



జీడి పిక్కలు అమ్ముకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా మా గ్రామంలోనే వ్యాపారులు డబ్బులిచ్చి కొనుగోలు చేస్తున్నారు. గతంలో కొందరే జీడి పిక్కలు కొనుగోలు చేయడంతో రైతులు ఇబ్బంది పడేవారు. ఇప్పుడు ఆ బాధ లేదు. ఈ ఏడాది జీడి రైతులకు ఇతర పంటల కంటే ఆదాయం బాగుంది.

– ఆరంగి అప్పలసూరి, ఆరంగిపేట, లావేరు మండలం

దళితుల బహిష్కరణ అమానవీయం



నిరసన తెలుపుతున్న ఏపీ దళిత మహాసభ సభ్యులు

రణస్థలం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సొంత నియోజకవర్గం పిఠాపురంలోని మల్లాం గ్రామంలో దళితులను గ్రామ బహిష్కరణ చేయడం అమానవీయమని ఏపీ దళిత మహాసభ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఏపీ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ అధ్యక్షుడు టొంపల సూరప్పడు అధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ దుశ్చర్యపై డిప్యూటీ సీఎం బాధ్యత వహించి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో దళిత మహాసభ సీనియర్ నాయకులు దుక్క ఆదినారాయణ, పల్ల నీలయ్య, కుప్పిలి పైడిరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు దత్తి గోవింద, మండల నాయకులు నేతల పెంటయ్య, బోనేల పరశురామ్, లింగాల రమణ, మామిడి జగదీష్, బంకపల్లి అప్పరావు తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ప్రవేశ పరీక్ష

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలోని కుప్పిలి మోడల్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష స్కూల్ పరీక్ష కేంద్రంలో సోమవారం సజావుగా జరిగింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు పరీక్ష నిర్వహించారు. 241 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 231 మంది హాజరయ్యారు. 10 మంది గైర్హాజరయ్యారు. ప్రిన్సిపాల్ కాడ అప్పాజిరావు పర్యవేక్షించారు.

24న శ్రీవారి మెట్ల పూజోత్సవం

శ్రీకాకుళం కల్చరల్ : దక్షిణ భారతదేశ గోవింద పాదయాత్ర వాట్సాప్ బృందం ఆధ్వర్యంలో ఈ నెల 24న మెట్ల పూజోత్సవ వేడుక నిర్వహిస్తున్నట్లు నగరానికి చెందిన మహంతి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తాను 485 సార్లు అలిపిరి మెట్ల ద్వారా పాదయాత్ర చేశానని, ఈ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వాట్సాప్ బృందంలో ఇప్పటికి 975 మంది భక్తులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరూ పసుపు వస్త్రధారణ, తిరునామంతో పాటు రెండు కేజీల పసుపు, కేజీ కుంకుమతో పాల్గొని ఏడువేల సార్లు గోవింద నామస్మరణ చేసి స్వామివారిని దర్శించుకుంటామన్నారు.

కంప్యూటర్ నైపుణ్యాలపై అవగాహన



శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

శ్రీకాకుళం: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కంప్యూటర్ నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు అన్నారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి నిర్వహించిన ఔట్‌రీచ్ శిక్షణ ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ వినియోగం, నైపుణ్యాలు, సాఫ్ట్‌వేర్, వినియోగిస్తున్న యాప్‌లపై శిక్షణ పొందారని చెప్పారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో శిక్షణలో భాగంగా పేరెంటింగ్ కంట్రోల్ యాప్‌లపై సైతం అవగాహన కల్పించినట్లు తెలిపారు. డిజిటల్ భద్రతపై సైతం అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కృష్ణవేణి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్ శంకరనారాయణ, అకడమిక్ కో–ఆర్డినేటర్ కృష్ణారావు, అధ్యాపకురాలు ఐ.శ్రీలక్ష్మి, ఎస్.వాణికుమారి, ఎస్.మాధవీలత, వి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



ఎచ్చెర్ల: ఇజ్జాడపాలెంలో ఎన్‌రోల్‌మెంట్ చేపడుతున్న దృశ్యం



జి.సిగడాం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో రవి

జి.సిగడాం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని ఎంఈవోలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు అన్నారు. సోమవా రం సీతంపేట పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు కార్పొరేట్ స్కూళ్ల వైపు మొగ్గు చూపుతున్నారని, వాటితో ఎటువంటి ఫలితాలను సాధించలేరన్నారు. ప్రభుత్వం విద్యాబోధన కోసం అనేక మౌలిక సదుపాయాలను కల్పించి ఉచిత విద్యను అందిస్తోందన్నారు. బాలబాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి మెరుగైన విద్యను అందిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ గేదెల మల్లిబాబు, ఎంపీటీసీ గేదెల నారాయణరావు, హెచ్‌ఎం చిత్తిరి జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు స్రవంతి, జగదీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇజ్జాడపాలెంలో..

ఎచ్చెర్ల: లావేరు మండంలోని ఇజ్జాడపాలేం గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.ఇందిర సోమవారం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. బడి బ యట పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ బాలి నీలంనాయుడు, ఉపాధ్యాయులు మోహనరావు, దామోదరరావు, సూర్యారావు, అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

గార: భైరి గ్రామ పరిధిలో మెయిన్ రోడ్ పక్కన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలని వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మార్పు పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటువంటి దుశ్చర్యలు జరగడం బాధాకరమన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కలెక్టర్, ఎస్పీ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, విచారణ చేపట్టి బాధ్యులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

గౌరవ భృతి మంజూరు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జి.సిగడాం: ఎంపీటీసీ సభ్యులకు 26 నెలలుగా అందాల్సిన గౌరవ భృతిని తక్షణమే మంజూరు చేయాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షుడు డోల వెంకటరమణ, ఎంపీటీసీ కుమరాపు రమేష్‌నాయుడులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఇదివరకే వినతిపత్రాలు అందజేసినట్లు తెలియజేశారు. జిల్లా పరిషత్ సీఈవో మాట్లాడుతూ గౌరవ భృతి మంజూరుపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, పెద్ది శ్రీనివాసరావు, తిరుమల రెడ్డి లక్ష్మణరావు, బూటు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

జి.సిగడాం: మండలంలోని చెట్టుపొదిలాం గ్రామంలో సోమవారం షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా ఆలయం ఆవరణలో నిర్వహించిన భజన పోటీల్లో పెంట గ్రామానికి చెందిన సీతారామ భజన బృందం సభ్యులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



జి.సిగడాం: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని సంతవురిటి గ్రామ సర్పంచ్ బుడారి లక్ష్మణరావు అన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి, సచివాలయం ఆవరణలో సోమ వారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శిర్రా లక్ష్మి, కూటమి నాయకులు డి.వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి హిమ బిందు, ఎఫ్ఏ వాండ్రంగి రాంజీ తదితరులు పాల్గొన్నారు.

• అంధకారంలో అరసవల్లి రోడ్డు



అరసవల్లి ఆలయ సింహద్వారం నుంచి మామిడితోట వరకు ప్రధాన రోడ్డులో అంధకారం అలముకుంటోంది.రోడ్డు ఇరుకుగా ఉండడం, సెంట్రల్ లైటింగ్ లేకపోవడం వల్ల వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరువైపులా ఉన్న వీధిలైట్లు వెలగకపోవడంతో చీకటిగా మారుతోంది. – శ్రీకాకుళం అర్బన్

• సబ్సిడీపై యంత్ర పరికరాలు



భైరి గ్రామంలోని శ్రీకార్తికేయ రైతు మిత్ర సంఘం గ్రూపునకు రూ.25లక్షలు విలువైన కంబైన్డ్ హార్వెస్టర్ యంత్రాన్ని సోమవారం మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి అందజేశారు. రైతు గ్రూపులకు రాయితీపై పరికరాలు అందజేస్తున్నట్లు చెప్పారు. – శ్రీకాకుళం రూరల్

• విద్యుత్ వృథా



ఎచ్చెర్ల మండంలోని ఫరీదుపేట గ్రామంలో వీధి దీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. దీంతో విద్యుత్ వృథా అవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి విద్యుత్ బిల్లు వేలల్లో వస్తుందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. – ఎచ్చెర్ల క్యాంపస్

ధర్మాన పరామర్శ



నివాళులు అర్పిస్తున్న ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: కనుగులవానిపేటకు చెందిన కనుగుల తిరుపతిరావు మాతృమూర్తి కృష్ణవేణి ఇటీవల మృతిచెందారు. ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఎంఈఓకు సన్మానం



ఎంఈవో కృష్ణారావును సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం ఎంఈఓ–2 కృష్ణారావును సోమవారం నైరా సర్పంచ్ అరవల రామ్‌ప్రతాప్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.వి.ఎస్.ఎన్.మూర్తి, సీఆర్‌ఎంటీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Manappuram Finance, Ltd, Srikakulam I am issuing this public notice as follows my client is going to finance loan to Teeda Prasada Rao, S/o late Venkata Swamy, r/at Lankapeta Village, Ravada Panchayathi & Mandal, Srikakulam District.

Public are hereby informed that Teeda Prasada Rao, S/o late Venkata Swamy has acquired the property through a Registered Sale Deed No. 7220/2024 with absolute rights and put them in to possession and enjoyment of the property she has lost her original link documents i.e., Regd. Sale deed No.917/2008, Regd. Sale deed No 314/2008. Anybody traced the above link document i.e., Regd. Sale deed No.917/2008, Regd. Sale deed No 314/2008 Please hand over the same to the above address.

Hence Anybody is having any claim, right, title or interest in respect of below mentioned property and may be informed to the under signed, with necessary documentary proof of their interest, within 7 days of this publication, failing which it shall be presumed that there are no tenable claims/ objections as it is free hold. Any subsequent claims shall not bind my client.

The Vacant Site is situated at Srikakulam District, Ranasthalam Sub Division, Ranasthalam Mandalam, Jagnnadharajapuram Panchayathi, Girikipalem Revenue Village, Sy.No.47-39, of Vacant Site Measuring, East-West 76 feet, North-south Eastern Side 25.6 feet, North-south Western Side 24.3 feet to an extent of 210.2 Sq.yards or 176.56 Sq.mtrs of Vacant Site is having the Following Boundaries:

Boundaries:
East: Joint Rasta
West: Vacant Site of Nakka Apparao
North: Vacant Site of Naralasetti Trinadharao
South: Vacant Site of Pinninti Venkayya

Dt.22-04-2025

Sd/- GORLE SOWJANYA LAXMI
Advocate, Srikakulam
Cell: 9160764533